సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 19, ఏప్రిల్ 2025 8 పేజీలు

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం

- సిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునసమీక్షించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 256 మందికి లబ్ధిదారులకు రూ.1.56కోట్ల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే





2లో


# గన్ డౌన్‌కు సిద్ధమైన అన్నలు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఆపరేషన్ కగార్ మావోయిస్టులకు కంగారు పుట్టిస్తుంది.వరుస ఎన్కౌంటర్లలో భారీగా సహచరులను కోల్పోతున్న మావోయిస్టులు ప్రస్తుతం శాంతి చర్చలు జరగాలని కోరుకుంటున్నారు.ఈ దిశగానే ఇప్పటికి రెండు లేఖలు విడుదల చేసిన మావోయిస్టులు శుక్రవారం మరో లేఖ విడుదల చేయడం చర్చనీయాంశమైంది.మావోయిస్టు పార్టీ నార్త్ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ పేరిట విడుదలైన లేఖలో శాశ్వత పరిష్కారం కావాలంటే శాంతి చర్చలు జరగాలని అందుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు రెండు వైపుల నుండి ఒక నెల రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.ఏప్రిల్ 8న విడుదల చేసిన లేఖపై స్పందించిన ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మకు ధన్యవాదాలు తెలిపారు.శాంతి చర్చల ప్రతిపాదన వెనుక వేరే వ్యూహమేదీ లేదని తెలిపారు.

2లో

- శాంతి చర్చలకై మరో లేఖ విడుదల
- నెల రోజుల పాటు కాల్పులు వద్దు
- శాశ్వత పరిష్కారం కోసం ముందడుగు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
उत्तर-पश्चिम सब जोनल ब्यूरो



## మా భూముల జోలికి వస్తే..
# సహించేది లేదు...

- ఎన్నో కష్టాలను ఎదుర్కొని భూమిని కాపాడుకున్నా
- కావాలనే తమను ఇబ్బందులు పెడుతున్నారు
- విలేకరుల సమావేశంలో పూనెం శ్రీనివాస్

వివరాలు 2లో..

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తమ భూముల జోలికి వస్తే.. సహించేది లేదని పూనెం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం లక్ష్మీదేవి పల్లి మండలం లోని లోతు వాగు గ్రామపంచాయతీ పరిధిలోని మోకాళ్ళ గుంపు వద్ద ఉన్న భూ వివాదం పై పూనెం శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 2004 సంవత్సరంలో పడిగ పాపయ్యకి చెందిన 1.30 ఎకరాలు సర్వే నెంబర్. 17/56/ అ. 17/56/అ భూమిని గలిగా బాబురావుని విక్రయించారని. ఇదే భూమినీ...2013లో నీలం రామయ్య కొనుగోలు చేశారని తెలిపారు. ఆ భూమిని 2018లో పూణెం శ్రీనివాస్. నాగమణి లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పడిగా.. ఇంటి పేరు చెప్పి వారసుడు అని చెప్పుకుంటే సరిపోదని, ఆధారాలు ఉండాలని.





## ఉపాధ్యాయ వృత్తిలో
# ఆదర్శంగా నిలిచిన టి. వి.ఆర్.ఎన్ స్వామి

- చదువుకున్న ప్రభుత్వ బడి "జేబీఎస్ "మెయిన్ రోడ్ హై స్కూల్"
- నేడు అదే పాఠశాలలో హెడ్మాస్టర్‌గా బాధ్యతలు
- తన చదువులు కొనసాగిన ఇల్లందు మండలంలోనే ఎంఈఓ బాధ్యతలు
- నేడే ఆయన పుట్టినరోజు సందర్భంగా ముందస్తు వీడ్కోలు అభినందన సభ ఏర్పాటు

2లో

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా నిలిచారు ఇల్లందుకు చెందిన టి.వి.ఆర్.ఎన్ స్వామి...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని కాకతీయ నగర్‌లో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన టివిఆర్ఎన్ స్వామి ఇల్లందు పట్టణ ప్రభుత్వ జేబీఎస్ హైస్కూల్లో పదవ తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. ఆయన చదివిన బడిలోనే ప్రభుత్వ జేబీఎస్ హైస్కూల్లోను, మరో ఇల్లందు మెయిన్ రోడ్ హైస్కూల్లో గెజిటెడ్ ప్యానల్ హెడ్మాస్టర్‌గా పనిచేయడం విశేషంగా చెప్పవచ్చు. టివిఆర్ఎన్ స్వామి అనగా తిరునగరి వెంకట రామ నరసింహా స్వామి ఈనెల 30వ తేదీన మెయిన్ రోడ్డు హైస్కూల్ నుండి ప్రధాన అధ్యాపకులుగా, మండల విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ చేస్తున్నారు.



- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో 16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## ప్రణాళికాబద్ధంగా
# ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

ఖమ్మం సూర్య బ్యూరో ఏప్రిల్ -18 : ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.

2లో

సూర్య
www.suryaa.com

శనివారం 19, ఏప్రిల్ 2025

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తు దారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్థక సాయంపొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కెఆర్కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా నిలిచిన టి. వి.ఆర్.ఎన్ స్వామి

మొదటి పేజీ తరువాయి



బిఎస్సి, ఎంఎ, ఎంఇడి చేసిన టీవీఆర్ఎన్ స్వామి గ్రూప్ వన్ పరీక్షలలో ప్రిలిమ్స్ ,మెయిన్స్‌లో ఉత్తీర్ణుడై ఇంటర్వ్యూకు అటెండయి అతికొద్ది మార్కులతో గ్రూప్ వన్ సర్వీసుకు తృటిలో తప్పారు. ఉద్యోగం రాకముందే రేణుకాదేవితో టి.వి. ఆర్.ఎన్ స్వామి 1987 మే 20న వివాహం చేసుకున్నారు. వివాహ అనంతరం ఆయన నిరంతర కృషి,గట్టి పట్టుదలతో 1989లో ప్రభుత్వ ఎస్జీటీ ఉద్యోగం ను సంపాదించారు. అంతేకాకుండా వంశపార్యం పరంగా వచ్చిన పురోహిత్యాన్ని చేస్తున్న సందర్భంలో తన దగ్గరికి వచ్చిన వారికి కాదనకుండా సుముహూర్తాలు పెడుతూ వివాహాది శుభ కార్యాలయ లకు వెళుతూ ముహూర్తాలు పెడుతున్న టివిఆర్ఎన్ స్వామి ప్రఖ్యాతిగాంచారు. ఆయనకు గల ఒక కూతురు శ్రీవల్లికి మంచి సంబంధం చూసి వివాహం చేశారు. కొడుకు సతీష్ చంద్ర స్వామి సాఫ్ట్వేర్ ఉద్యోగం లో స్థిరపడ్డారు. కుమారుడికి సైతం ఘనంగా పెళ్లి చేశారు. గడిచిన 36 సంవత్సరాలుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా, పాఠశాల అభివృద్ధి పట్ల విద్యాభివృద్ధి ఫలితాల పట్ల చేసిన విశేష కృషికి జిల్లా కలెక్టర్ నుండి, పలు జిల్లా, రాష్ట్ర అవార్డులతో పాటు, సర్వేపల్లి రాధాకృష్ణ "స్టేట్ అవార్డు"ను సైతం ఆయన అందుకున్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన టీవీఆర్ఎన్ స్వామి మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇస్తూ క్రమశిక్షణతో ను ఫ్రెండ్లీ అధికారిగా మండలంలోని ఉపాధ్యాయుల కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థుల నుంచి మంచి ఫలితాలను రాబడుతూ జిల్లాలో నే తన పాఠశాలలకు మంచి పేరును సాధించి పెట్టారు. ఈనెల 30వ తేదీన పదవీ విరమణ ఉన్నప్పటికీ ఈనెల 19 న టీ.వీ.ఆర్.ఎన్ స్వామి 61వ జన్మదినం సందర్భంగా ముందస్తుగా ఆయన కొలీగ్స్, మండల ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదవీ విరమణ అభినందన సభను ఘనంగా నిర్వహించేందుకు ఈనెల 19 ఉదయం 10:30 గంటలకు మెయిన్ రోడ్ హైస్కూల్లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అభినందన సభ అనంతరం మధ్యాహ్నం లంచ్ ఏర్పాటు చేశారు.ఆయన చదువుకున్న ఊరిలో ఒకవైపు ప్రధానోపాధ్యాయులు గాను, మరోవైపు మండల విద్యాశాఖ అధికారి గాను విద్యాభివృద్ధి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, మరోవైపు మంచి ఫలితాలను తీసుకురావడమే కాకుండా మండల ఉపాధ్యాయులను క్రమశిక్షణ తో, స్నేహ భావంతోను నిరంతరం వ్యవహరిస్తూ పదుగురి లో మంచి పేరును పొందారనటంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు.

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

మొదటి పేజీ తరువాయి










లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థకు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గన్ డౌన్‌కు సిద్ధమైన అన్నలు

మొదటి పేజీ తరువాయి

తాము చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు కాల్పుల విరమణ ప్రకటించాలనే కోరిక షరతు కాదని కేవలం శాంతి చర్చలకు అనుకూల వాతావరణం కల్పించడంలో భాగమేనని తెలిపారు. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వ స్పందన కోసం వేచి చూస్తామన్నారు.

## భద్రతకు హామీ ఉండాలి

సమస్యను పరిష్కరించడానికి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, ప్రత్యేక జోనల్ కమిటీ లోని ప్రముఖులను, చర్చలలో తమకు ప్రాతినిధ్యం వహిస్తున్న అభ్యంతర ప్రతినిధి బృందం సభ్యులతో కలిసి చర్చలు జరపవలసి ఉన్నదని వారిని కలవడానికి తమ సహచరుల భద్రతకు హామీ కోసం ప్రభుత్వ స్థాయి దళాల కార్యకలాపాలను నిలిపివేయాలని మావోయిస్టు రూపేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రతిపాదనను ఏకీభవించి చర్చలకు సిద్ధంగా ఉంటే చతిస్గడ్ లో ఒక నెలపాటు కాల్పులు విరమించి దండకారణ్యంలో మోహరించిన సాయుధ బలగాలను వెనక్కి పిలవాలని కోరారు. శాంతి చర్చలు కోరుతూ తాము లేఖలు విడుదల చేసినప్పటికీ ఏప్రిల్ 12న బైరాంఘడ్ బ్లాకులోని ఇంద్రావతి నది వద్ద, ఏప్రిల్ 16న జిల్లాలోని కిల్లెం సమీపంలో ఎన్కౌంటర్లు జరిగాయని, ఈ మరణకాండలు ఇలాగే జరిగితే శాంతి చర్చలు ఏమాత్రం ఉపయోగపడని అన్నారు. చర్చలు ముందుకు సాగి శాశ్వత పరిష్కారం లభించేందుకు బస్తర్ లో హింసను ఆపాలని విజ్ఞప్తి చేశారు.దండకారణ్యంలో మావోస్టుల వేటకై దూసుకు వెళ్తున్న భద్రతాబలగాల ధాటికి కీలక నేతలతో పాటు కేడర్ ను కూడా కోల్పోతున్న మావోయిస్టు పార్టీ శాంతి మంత్రం జపిస్తుందనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. శాంతి చర్చల అనంతరం పోరాట పంథా మార్చి జనజీవన స్రవంతిలోకి వస్తారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మా భూముల జోలికి వస్తే.. సహించేది లేదు...

మొదటి పేజీ తరువాయి



ఇలాంటి ఆధారాలు లేకుండా. పడిగా ప్రశాంత్ ఏ విధంగా వారసుడు అవుతాడు చెప్పాలన్నారు. పడిగ పాపయ్యకు ఐదుగురు సంతానమని... వారిలో.. జానయ్య. ఆదినారాయణ.. ఆదెమ్మ.పద్మ. ఉన్నారన్నారని తెలిపారు. వారసత్వంలో ఎక్కడ లేని పడిగ ప్రశాంత్, ఎలకం రామకృష్ణ కావాలని ఇంటి పేరుతో తనను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, తమ భూమి జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత ఐదేళ్లు లోతు వాగు సర్పంచ్‌గా ఉన్న పడిగా ప్రశాంత్ ఆనాడు మరి ఏ రోజు కూడా ఈ భూమి విషయంలో రాలేదని .. జోక్యం చేసుకోలేదన్నారు. ఆ స్థలాల్లో ఇంటి నిర్మాణం చేయడం జరిగింది. ఈ భూమిని తన తండ్రి 2004లో వేరే వాళ్లకు అమ్మడం జరిగింది... పద్మ.. మా నాన్న పడిగా పాపయ్య ఈ భూమిని వేరే వాళ్లకు అమ్మడం జరిగిందన్నారు. పడిగా పాపయ్యకు తామే వారసులం అని.. పడిగా ప్రశాంత్ కి ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇప్పుడు కావాలనే ఈ భూమి విషయంలోగొడవ చేస్తూ తమను ఇబ్బందులను పెడుతున్నాడన్నారు. వారి పేరు మీద ఉన్న వారి భూములను వారు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ భూమి విషయంలో వివాదాలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని, ఇప్పటికే ఈ భూమి వివాదంలో పోలీస్ స్టేషనులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# చేతిపంపు ను మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని రాజాపురం గ్రామంలోని స్మశాన వాటికలో ఉన్న చేతి పంపును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామంలో ఉన్న స్మశానవాటికలో చేతి పంపు మరమతులకు నోచుకోక మూలనబడటంతో స్మశాన వాటికి వచ్చే ప్రజలకు నీటి కొరత ఏర్పడిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి దగ్గరుండి చేతి పంపులు రిపేర్ చేయించారు. గ్రామ ప్రజల సమస్యను పరి ష్కరించినందుకు ఎమ్మెల్యేకు గ్రామంలోని నాయకులకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మా నీళ్లు –మాకు కావాలి "జిల్లా సదస్సుకు కదలిరండి : రేపాకుల శ్రీనివాస్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సీతరామప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీర్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "మా నీళ్లు –మాకు కావాలి" జిల్లా సదస్సుకు పిలుపునిస్తూ ఈనెల 25న కొత్తగూడెం జిల్లా కేంద్రం లో జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారంఇల్లందు పార్టీ కార్యాలయం ఏలూరి భవన్ లో జరిగిన సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కొత్త డిజైన్ ద్వారా జిల్లాకు నష్టం జరుగుతుందని పాత డిజైన్ ద్వారా రోళ్లపాడు రిజర్వాయర్ నిర్మిచడం ద్వారా సాగు నీటి తో పాటు తాగు నీరు కూడా అందించవచ్చునని అన్నారు. కొత్త డిజైన్ ద్వారా 176 హెక్టర్లకు భూమికి నీరు అందితే పాత డిజైన్ వలన 2000హెక్టర్లకు పైగా సాగు భూములకు నీరు అందించ వచ్చునని అన్నారు. జిల్లా ప్రజల గొంతు తడపకుండ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను ఇతర ప్రాంతాలకు ఇవ్వడం సరికాదని ముందు జిల్లా ప్రజానీకం అవసరాలు తీర్చాలని ఆ తర్వాతనే ఇతర ప్రాంతాలకు నీళ్ల ఇవ్వాలని అన్నారు. ఈ నీళ్ల సాధన కోసం ఏప్రిల్ 25 న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని దీనికి కదలిరావాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) : మండలపరిధిలోని బయ్యారం క్రాస్ రోడ్ జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ తెలిపిన సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వలన అనేక మంది రైతులు ఇబ్బంది పాలయ్యారని రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి భూభారతి చట్టాన్ని ఆవిష్కరించామన్నారు. రైతులు వారి భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి ఈ భూభారతి చట్టం వరంలాగా మారుతుందన్నారు. భూ సమస్యలతో బాధపడుతున్నటువంటి ప్రతి రైతుకి కూడా ఈ భూభారతి చట్టం ద్వారా వారి సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి ఒక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన 42 కుటుంబాలు పోడు భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ కి, ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్, అగ్రికల్చర్ ఏడిఏ తాతారావు, పినపాక ఎమ్మార్వో నరేష్ , ఎంపీడీఓ , ప్రభుత్వ అధికారులు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో వాగులోరాళ్లు తొలగిస్తున్న గ్రామస్తులు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని కిష్టారం గ్రామంలోని గ్రామస్తులు తమ సొంత ఖర్చులతో జెసిబి పెట్టి, వాగులో రాళ్ల తొలగించు కుంటూ, దారి శుభ్రం చేసుకుంటున్నారు. ఎవరో చేస్తారని ఎదురు చూడకుండా, వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా, ఒకరికి చెప్పడం కంటే ,మనం చేసుకోవడం మేలని గ్రామస్తులు తలచారు. మొర్రేడు వాగు దాటడం కోసం, అనునిత్యం ఒక పెద్ద పోరాటమే జరుగుతున్నదని, వర్షాకాలం వాగులు వచ్చి కష్టాలని,అవి తగ్గినాక మొత్తం రాళ్లు తేలి నడవడానికి కష్టమని,ప్రతిరోజు వాగు దాటటము అంటే కష్టమని, పశువులు, పిల్లలు ,పెద్దవాళ్లు అనునిత్యం, ఒక పెద్ద యుద్ధమే చేస్తున్నామని, వాగు దాటడానికి, కష్టాలను పూర్తిగా తొలగించుకోలేకపోయినా, గుడ్డిలో మెల్లతీరుగా,తాత్కాలిక రాకపోకడలు జరగడం కోసం,తల కొన్ని డబ్బులు వేసుకొని,జెసిబి తో వాగులో రాళ్లు సొంత ఖర్చులతో గ్రామస్తులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈనెల 27న వరంగల్‌లో బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ





### వేలాది మంది తరలి రావాలి

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు వేలాది మంది తరలాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వనమా స్వగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని గ్రామ ప్రాంతాల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలన్నారు. వరంగల్ లో జరిగే సభకు కేసిఆర్ దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఒక్క కెసిఆర్ వలననే సాధ్యమని,కెసిఆర్ తెలంగాణకు రక్షణ అని పేర్కొన్నారు. 10 లక్షల మందితో వరంగల్‌లో సభ నిర్వహించనున్నట్లు, ఈ ఒక్క వరంగల్ సభతో కాంగ్రెస్ ఖేల్ ఖతమన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ 420 వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. ఆస్తులు అమ్మడం– అప్పులు తేవడం కాంగ్రెస్ ఎజెండా గా పని చేస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మాటలతో కాలం ఎల్లదుస్తున్న కాంగ్రెస్ కు పతనం తప్పదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు వరంగల్ సభకు లక్షలాది మందిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, కొత్వాల సత్యనారాయణ, డిష్ నాయుడు, కనగాల బాలకృష్ణ, మడివి సరస్వతి, దాసరి నాగేశ్వరరావు, ముత్యాల ప్రవీణ్, భూక్యా వీరన్న, రాంబాబు, దాబా శంకర్, సమ్మయ్య గౌడ్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, ఆర్ కే , దుర్గా ప్రసాదు, కుంపటి శివ, పునుకుల ఉదయ్, నామా నవీన్, పత్తిపాటి శ్రీను, తెలంగాణ గిరి,హర్ష, ఏనుగుల శ్రీను, హబీబ్, నారకట్ల రాజశేఖర్, వీర్రాజు, బట్టు సురేష్, రంజిత్, రాజశేఖర్,నవభారత్ ఆనంద్, పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన బండి అనిల్ బుధవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి వెళ్లిన వ్యక్తి ఆరోజు తిరిగి ఇంటికి రాకపోవడంతో అనిల్ కోసం బంధువులు పరిచర ప్రాంతాల్లో వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో గురువారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో అనిల్ భార్య సావిత్రి తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు. శుక్రవారం ఉదయం మొండికుంట సమీపంలో సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సమీపంలో చెట్టుకి ఉరివేసుకొని వ్యక్తి కనిపించడంతో గమనించిన పశువుల కాపరి స్థానికులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి బండి అనిల్ గా గుర్తించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలియజేయడంతో. ఘటన స్థలానికి చేరుకున్న అశ్వాపురం సీఐ గూడా అశోక్ రెడ్డి అనిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదలాలి



### పాతికేళ్ల పండుగను జయప్రదం చేయాలి

### కొత్తగూడెం కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే..!

### మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

### రామవరంలో స్వయంగా వాల్ రైటింగ్ రాసి సభను విజయవంతం చేయాలని దంపతుల పిలుపు

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు కదలాలని, పాతికేళ్ల పండుగకు కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పిలుపునిచ్చారు. వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు సన్నాహకంగా శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం పట్టణంలో రామవరంలోని ప్రధాన రహదారి ప్రక్కన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ సభను విజయవంతం చేయాలని స్వయంగా వారు వాల్ రైటింగ్ రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండెన బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండిలో వస్తావో కొడకో నైజ సర్కరోడా అంటూ పాడుకున్న ఈ తెలంగాణ పల్లెలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం స్వేచ్ఛా వాయువులు పీల్చారని, నేడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిజాం కాలం నాటి రాచరికపు పాలన సాగిస్తోందని, ప్రశ్నిస్తే కేసులు.. ఇదేంటని అడిగితే దాడులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. వీరి వెంట కాజా బాక్స, మజీద్, పూర్ణ, పెంట్రాజ్, జనిత్,తిరుపతి ఉన్నారు.

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఖాజాగౌస్ మొయినుద్దీన్‌కు ఘన సన్మానం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ జేఏసీ నాయకులు,కార్యకర్తలు, విలేకరులు కలిసి అఖిల భారత కాంగ్రెస్ నాయకులు కాజా గౌస్ మొయినుద్దీన్ ఘనంగా సన్మానించారు. అనంతరం కాజా తనకు జరిగిన సన్మానాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేద్కర్ సాహెబ్ రచించిన రాజ్యాంగం నుండి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ బడుగు, బలహీన, వర్గాలకు లాభం చేకూరేలాగా కృషి చేస్తామని ఉన్నారు. తనకు వచ్చిన యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బలహీన వర్గాలను బలోపేతం చేసి సమాజంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు చదలవాడ సూరి, మనం విలేకరి జంపన్న, మాదిగ జేఏసీ నాయకులు బొట్ల శ్రీను, అశోక్,లడ్డు, కిషోర్,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరం : ఎమ్మెల్యే కూనంనేని

### కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పేదరికంలో తమ ఆడపిల్లలకు వివాహం చేయలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు, ఆ ఇంటి ఆడపడుచులకు ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరంలాంటిదని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకంక్రింద మంజూరైన 46 చెక్కులను శు క్రవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుచేసిన షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మెరుగుపర్చి అమలుచేయడం అభినందనీయమన్నారు. పేద కుటుంబాలు, ప్రధానంగా మహిళల ఆర్థిక అవసరాలు గుర్తించి ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని, ఆరోగ్యారెంటి పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, అతిత్వరలో పూర్తిస్థాయిలో ఈ పథకాలన్నీ అమల్లోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదకుటుంబాలు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కనగాల అనంతరాములు, నూకల రంగారావు, బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, మనేం వెంకన్న వేములపల్లి రాజశేఖర్ భూక్యా విజయ జకరయ్య బిక్కులాల్ కొంగర అప్పారావు, వల్లపు యాకయ్య, బానోత్ రంజిత్ మాడుపు ఉపేంద్ర చారి వైఎస్ గిరి ఆదినారాయణ, దుర్గా మహేష్, రాము, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల వారికి షాపులు కట్టించి ఇవ్వాలి

### మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ స్థలంలో చేతివృత్తుల వారికి షాపులను నిర్మాణం చేసి గ్రామపంచాయతీ వారే ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పండూరి వీరబాబు ఒక ప్రకటనలో పంచాయతీ అధికారులను డిమాండ్ చేశారు. గతంలో కూడా పలుమార్లు పంచాయతీ స్థలంలో దుకాణాలను నిర్మాణాలు చేసి కిరాయిలకు ఇస్తామని అధికారులు తెలిపినప్పటికీ ఇప్పుడు విలువైన ఆ స్థలంలో పబ్లిక్ టాయిలెట్లను అరాకోర నిర్మాణం చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసి దుకాణదారులకు కిరాయిలకు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ప్రజలే అధికారులను అడ్డుకుంటారని అదే స్థలంలో ఇల్లు లేని నిరుపేదలకు సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫునుండి ప్రజలకు గుడిసెలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## 139 వ" మే డే"ను జయప్రదం చేయండి –టియుసిఐ




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకి వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, కనీస పెన్షన్ రూ 9వేలు కై పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి, మెమోరియల్ ట్రస్ట్ భవనంలో, ఆర్. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు.ఈ సమావేశంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి నూప భాస్కర్, ఉపాధ్యక్షులు గోపాలరావు, కోశాధికారి పాయం వెంకన్న, కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, మల్సూరు జాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు నిరసనగా శుక్రవారం గుండాల మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజన్ న్యూస్) –** మండలపరిధిలోని లంకమల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గనిబోయిన పార్వతి,పాయం హేమలత,పాయం నరసమ్మ, పాయం అలివేలు, పోలోజు అశ్విని దుగ్గం విరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న చర్చిలలో ఆయా పాస్టర్ అండ్ ఫాదర్స్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవలు ఉపవాస ప్రార్థనలు ముగించుకున్న సందర్భంగా శుభ శుక్రవారం సందర్భంగా చర్చిలలో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిరంతరగా క్రీస్తును గూర్చి బోధించారు ముఖ్యంగా మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ ఆండ్రోస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ నుంచి అయ్యన్నపాలెం సిఎస్ఐ చర్చి వరకు సిలవ మార్గము నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ఏసుప్రభు 41 రోజు ఉపవాస ప్రార్థన అనంతరం పాపుల కోసం తన ప్రాణాన్ని అర్పించే ముందు సిలువపై పలికిన ఏడు మాటలను గూర్చి బోధిస్తూ ఒకటవ మాటగా.. తండ్రి వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుము. రెండో మాటగా... నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు. మూడవ మాటగా.... అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి. నాలుగో మాటగా... నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి. ఐదవ మాటగా... నేను దప్పి కొనుచున్నాను. ఆరో మాటగా సమాప్తమైనది. ఏడవ మాటగా తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను. అని సిలువలో తన ప్రాణాన్ని వదిలాడు అని బైబిల్ లో వ్రాయబడిన విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు భారీగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ముఖ్యమంత్రి, గృహనిర్మాణ శాఖ మంత్రి ఆదేశాలు మేరకు, జనవరి 26 నుండి అమలు ప్రారంభం చేయడం జరిగింది. పైలెట్ గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే వారికి మంజూరు చేయడం జరిగింది. ఈ లబ్ధిదారులకు ముందుగా పంచాయతీ కార్యదర్శి, వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసినాకా, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తారు. కానీ భద్రాచలం గ్రామ పంచాయతీ లో ఓ అధికారి సరిఅయిన విచారణ చేయకుండా బేస్మెంట్ లెవెల్ లేని లబ్దిదారులకు ఆన్లైన్ లో అప్లోడ్ చేసాడని ఆధునిక సాంకేతిక విచారణ లో తెలిసింది, అందుకే పూసా జగదీష్ అనే వ్యక్తి కి విధుల నుండి తొలగించడం జరిగింది. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లలకు పాల్పడిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సీతారామ ప్రాజెక్ట్ విషయమై ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి నరసయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** సీతారామ ప్రాజెక్ట్ మీద అఖిలపక్షం ఏర్పాటు కోసం సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని ఇల్లందు అఖిలపక్ష నేతలు అధికారులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో శు క్రవారం అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో ఇల్లందు అఖిలపక్ష నేత గుమ్మడి నరసయ్య ని పిలిపించుకొని సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో జరుగుతున్న విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని, ముఖ్యమంత్రి పిలిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని ఇటీవల చేసిన ఆదేశాల మేరకు శు క్రవారం గుమ్మడి నరసయ్య, గోపగాని శంకర్రావు, బండారు మోహన్ రావు, జల సౌధలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో మంత్రి ని కలవడం జరిగిందన్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తమందరిని ఆహ్వానిస్తాం అని తెలియజేయడం జరిగిందన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం - ఎమ్మెల్యే రాగమయి

## - లబ్ధిదారుని ఇంట ఎమ్మెల్యే దంపతుల భోజనం

## - ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే మట్ట దంపతులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రతీ పేదవాడి కుటుంబాలు మూడు పూటల కడుపు నింపేందుకే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాలలో సరఫరా చేస్తుందని ఈ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేయకుండా లబ్ధిదారులు వినియోగించుకోవాలని సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరమని సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం పార్దసారథి పురంలో ఆదివాసీ సోదరుడు ఇంటిలో శుక్రవారం ఎమ్మ్యాల్యే మట్టా దంపతులు రేషన్ సన్న బియ్యంతో వండిన భోజనం ఆచరించారు. పాస్టర్ పద్దం ఐజాక్, రాణి నివాసం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం తో వండిన భోజనాన్ని ఆదివాసీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి వారు భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇతర పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పార్థసారధి పురంలోని పేద, మధ్య తరగతి ప్రజలు రేషన్ సన్న బియ్యం పంపిణి పట్ల హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఎమ్మ్యాల్యే డాక్టర్ మట్టా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు సీతారా మారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, చీకటి చిన్న నరసింహారావు, అలుగోజు చిన్నస్వామి, వీరబోయిన ప్రకాష్, నాయక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్, దొంతు మాధవరావు, కర్రి కమలాకర్, మల్లెల రాజా, పెనుబల్లి మండలం, పార్థసారధి పురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ పై

# ప్రజా తిరుగుబాటు మొదలైంది

### -జటపిట రవిని పరామర్శించిన తాత మధు

### -ఇందిరమ్మ రాజ్యంమంటే ప్రజలను మోసం చేయటమే...,-అకాల వర్షాలు వల్ల

### - నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయటంలో విఫలం అయిందని ఎన్నికలు పెడితే 100 సీట్లు బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు,ఏం ఎల్ సి తాత మధు జోస్యం చెప్పారు. మండలంలో శుక్రవారం ఆయన పర్యటించి అకాల వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలను వరి,మొక్కజొన్న ఇతర పంటలు పరిశీలి ంచారు.ముందుగా రామనరసయ్య నగర్ గ్రామానికి చెందిన జటపిట రవి కి సంబంధం లేకపోయినా బాద్యుని చేస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుల వేధింపులకు కారణంగా మనస్తాపానికి గురై పురుగులమందు త్రాగిన విషయం విదితమే.శికిత్స అనంతరం గ్రామానికి చేరుకున్న రవిని తాత మధు పరామర్శించి జరిగిన విషయ ాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ధైర్యంగా వుండాలని బిఆర్ ఎస్ పార్టీ అండగా వుంటుందని హామీఇచ్చారు.అనంతరం ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బైరు.వెంకటేశ్వర్లు,మండల నాయకులు పోగుల శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాటం కోసం అనేక వాగ్దానాలు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఇచ్చిన ఆరు గ్యారంటీ ల వాగ్దానాలు అమలు చేయక రాష్ట్ర అప్పుల్లో వుంది వాటికి వడ్డీ కట్టలేక పోతున్నాం,రాష్ట్రాన్ని నడపలేకపోతున్నం అ%శీ%టు బీ అర్ ఎస్ పార్టీ పై నెపం నెడుతూ న్నారని ఆయన విమర్శించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర%శీ%లో ఉన్న పేదప్రజలకు అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేయలేక పోతున్నడాని,రెండు లక్షల రుణమాఫీ,రైతు బంధు పూర్తి స్థాయిలో చేయలేదని,కల్యాణలక్ష్మి పథకంలో లక్ష తోపాటు తులం బంగారం ఏమైందని అధికార పార్టీ మంత్రులను నిలదీశారు.తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదని తెలంగాణ ప్రాంత ప్రజలు అన్నివిధాలుగా నష్టపోతున్నారని,నీళ్ళు,నిధులు,నియామకాలు తో పాటు తెలంగాణ ఏర్పాటు అయితే ప్రజలుశుభాభిక్షంగా వుంటారని భావించిన కేసీఆర్ ఆనాడు వున్న ప్రభుత్వం పాలకులపై ఎన్నో ఏడ్లుగా పోరాటాలు చేసి సాధించిన ఘనత కేసీఆర్ దె అన్నారు.అధికారం వుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మా కార్యకర్తలపై దాడులు,అభియోగాలు మోపి ఇబ్బందులు గురిచేస్తే సహించేది లేదని మి పనితనం మి ప్రభుత్వంపై







ప్రజలకు వున్న వ్యతిరేకతను అభివృద్ధి చేసి చూపించుకోవాలని హితవు పలికారు.ఇందిరమ్మ రాజ్యంలో కమీషన్లు పర్వం జోరుగా వుందని ఏ పని చేసిన,రిటెయిడ్ అయిన ఉద్యోగుల పీక్షన్ మంజురిచేయుటలో అధికారులు పర్సెంటేజీలు అడుగుతున్నారని ఎద్దేవా చేసారు.ప్రజా సమస్యల పరిష్కారించుటలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కాల్పించుటలో ప్రభుత్వం వైపల్యం చెందిందని అకాల వర్షాలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి డైమండ్ చేసారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్ల శ్రీను,దడిపిన్ని రామారావు, కీలారు మాధవరావు, పాసంగులపాటి శ్రీను,మాజీ సర్పంచులు కుర్ర కాంతి,పాలే సర్వయ్య, రాయల నాగేశ్వరావు,రాందాస్,ముత్యాల నాగేశ్వరావు,లకవత్ ప్రకాశ్, రాంబాబు,అదంకి చిరంజీవి,దామ విజయ్,కొవిన్ని గోపాల్ రావు, జానిమియా,నున్నా రామకృష్ణ ,ఖాదర్,రామారావు,కృష్ణ,సంగేపు వెంకట, శ్రీను,శివరాత్రి మల్లయ్య,ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

### -సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణ శివారు లో సింగరేణి కాలరీస్ సంస్థ పెట్రోల్ బంకు వద్ద ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన, ప్రమాదాల పై విన్యాసాలు నిర్వహించి నివారణ చర్యలు వివరించారు. ప్రమాదాల నివారణపై పోస్టర్ ఆవిష్కరించారు. సింగ రేణి ఓసిలో ఎలక్ట్రికల్ అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఉపయోగించే సి ఓటు ఉపయోగించే విధానాన్ని వివరించారు. సింగరేణిలో భారీ వాహనాలు ఉన్నందున ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలు ఉన్నందున అప్రమతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎం వెంకటేశ్వర్లు డ్రైవర్ ఎస్ కే కాజా ఫైర్ మాన్లు కే బాబురావు ,వి సతీష్ ,ఎం సతీష్ , సింగరేణి సంస్థ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఇంట్లో వంట చేస్తుండగా అగ్నిప్రమాదం

### - త్రుటిలో తప్పిన పెను ప్రమాదం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





సత్తుపల్లి పట్టణంలోని ఓ ఇంట్లో వంట చేస్తుండగా అగి న్రప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక సి ఎస్ ఐ చర్చ్ ఎదురుగా నివాసం ఉంటున్న అలవాల ప్రశాంత్ ఇంట్లోని కిచెన్లో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో భయబ్రాంతులకు గురయ్యారు. సమయానికి స్థానికులతో పాటు సత్తుపల్లి అగ్నిమాపక శాఖ స్పందించి మంటలను అదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు.

# గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట దంపతులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



త్యాగానికి ప్రతిరూపమైన "గుడ్ ఫ్రైడే " సందర్భంగా, మానవాళి కోసం యేసు క్రీస్తు చేసిన త్యాగాలను, ప్రభోదించిన శాంతి బోధనలను గుర్తు చేసుకోవాలనిసత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు ఇద్దరు క్రైస్తవల ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని సిలువను తమ భుజంపై ఎత్తుకొని నియోజకవర్గ క్రైస్తవసోదర, సోదరిమణులకు " గుడ్ ఫ్రైడే " శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన ముస్తఫా



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ హైదరాబాదులో పర్యటించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ముస్తఫా మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ హయంలో ఆ పార్టీకి ఎదురొడ్డి కాంగ్రెస్ కార్పొరేటర్ గా 57 డివిజన్ నుంచి మహమ్మద్ రఫీదా బేగం గెలిచిన విషయం తెలిసిందే. ఎన్నో కేసులకి భయపడకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు తన భార్యను కార్పొరేటర్ గా గెలిపించిన తీరును సైతం ముస్తఫా వివరించారు

## ఉచిత చేతి పంపులు ప్రారంభం

### -సిడిఏ కార్యదర్శి ఏనోష్ కుమార్...



**కల్లూరుఏప్రిల్18(సూర్య న్యూస్)::** మండల కేంద్రము లో శాంతి నగర్, రఘునాథ బంజర, మండాలపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సిడిఏ కార్యదర్శి ఏనోస్ కుమార్, వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సిడిఏ కార్యదర్శి ఏనోష్ కుమార్ కి తెలియజేయటం జరిగిందని అన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల పది వేల రూపాయల విలువగల చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు తేలూరి సంజీవరావు, ఇజ్రాయిల్, జీవన్ కుమార్,రాజశేఖర్, సత్యనారాయణ, జైదీప్, మహిళలు పలువురు పాల్గొన్నారు.

## సింగరేణిలో వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ మానవహారం ...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి (కారేపల్లి ఏప్రియల్ 18) మండలంలోని వక్ఫ్ చట్టానికి సవరణలను వ్యతిరేకిస్తూ సింగరేణిలో ముస్లింలు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సింగరేణిలోని జామేమసీదులో శుక్రవారం ప్రార్ధనలు అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించిన ముస్లింలు మానహారంగా నిల్చొని వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నినదించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లిం ధార్మిక ఆస్తులను సంరక్షించే సంస్థ వక్ఫ్ బోర్డులో ముస్లింమేతర వ్యక్తుల పెత్తనంను అనుమతి సహేతుకం కాదన్నారు. వక్ఫ్ అస్తులను ప్రభుత్వ భూములుగా చూపే కుట్రలో భాగమే కేంద్రం అమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు అని విమర్శించారు. ముస్లిం,ఇతర మతాల మధ్య తీవ్ర ఆగాధం నెలకొల్పటానికి చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరు గమనించి సామరస్యంతో మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో జామేమసీదు అధ్యక్షులు షేక్ మున్నీరుద్దీన్,నాయకులు ఎండీ.యాకూబ్అలీ,ఎస్కె.బందేలి, షేక్ షంషుద్దీన్, షేక్ షఫీ,ఎండీ.హనీఫ్, అబ్దుల్మతీన్,మజీద్పాషా(షేర్), జావీద్, ఫారుక్, ముజామిల్, తాజుద్దీన్, సయ్యద్ చంద్పాషా,అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

### -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ, -భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

### -నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -18** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధా రం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబం ధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవర ణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.

చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత డబ్బులు విడుదల..

### -మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు...,-ఇంచార్జ్ ని సన్మానించిన లబ్ధిదారులు..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, నిర్మాణం చేసిన కొద్ది రోజులకే మొదటి విడత డబ్బులు విడుదల చేసిన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కూసుమంచి మండలం ధర్మతండాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 16మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేశారు. ఈ మేరకు లబ్ధిదారులు లెంటల్ లేవల్ ఇండ్లు నిర్మాణం చేయగా వారందరికి బుధవారం మొదటి విడత రూ.1లక్ష చొప్పున విడుదల చేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తి కాకుండానే మొదటి విడత డబ్బులు విడుదల చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వమని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు మొదటి విడత డబ్బులను సమయానుకులంగా విడుదల చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

**క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డిని సన్మానించిన లబ్ధిదారులు..**

ధర్మతండా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు అకౌంట్లలో జమకావడంతో ఆ లబ్ధిదారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సేట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గ్రామస్తులు భద్రు నాయక్, సురేష్ నాయక్, సురభి నాయక్, నాగేశ్వరావు నాయక్, బానోత్ కళావతి, తారాచంద్, కుమార్ పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి





**-అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత**
**-చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి**
**-అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు %ుతీఋ,, జూం% పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.

**చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, eneedram, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో drdo సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు ce రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ y ee రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సజీవసిలువమార్గం...

**-పట్టణ వీధులలో యేసు యొక్క 14 స్థలాల సజీవ యాత్ర ప్రదర్శన..**
**- ప్రభువు నేర్పిన ప్రేమ త్యాగం మరువలేనివి - కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం..**




**కల్లూరు ఏప్రిల్18(సూర్య న్యూస్):**
పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కల్లూరు పట్టణంలోని పురవీధులలో ఘనంగా సజీవ సిలువ మార్గం యాత్రను కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి విచారణ గురువులు రెవ.ఫాదర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో కళ్ళకు కట్టినట్లుగా సజీవ సిలువ యాత్రను పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాడు యేసుక్రీస్తు 14 స్థలాలను, ఆయన పడిన పాట్లు శ్రమలు అనుభవించిన కష్టాలు ధారలై కారిన రక్తము కన్నీటి పర్యంతమైన భక్తులు వేలాది సంఖ్యలో కల్లూరు మండలంలోని నలుమూలల నుండి భారీ స్థాయిలో సజీవ శిలువ యాత్రలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఏసుప్రభు అనుభవించిన శ్రమలతో పాటు, ఆయన శిష్యుల యొక్క పాత్ర ఈ లోకానికి రక్షకుడుగా వచ్చి ప్రేమను పంచి దాన్ని సిలువపై మరణించిన సన్నివేశాలను కల్లూరు జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద పండేవ స్థలం లో యేసు క్రీస్తును సజీవంగా సిల్వను వేసిన సన్నివేశాన్ని పలువురు సూపర్ లకు కంట కన్నీరు మున్నీరయ్యింది. క్రైస్తవ భక్తులు 40 రోజులపాటు అత్యంత ప్రీతికర భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో బాధ రక్షకములు దూరం చేసుకుని ఈ సజీవ శిల్వయాత్రలో పాల్గొని నలభై రోజులపాటు ఉపవాస దీక్షలు ఒక పూట భోజనంతో నిరంతరము భక్తితో ప్రజలు నమ్మకము ఆయన చూపిన ప్రేమ ఆయన ఇచ్చిన అద్భుత కార్యములు అన్నిటికి నిదర్శనంగా తమ కుటుంబాలలోని శాంతిని నింపి అశాంతిని తొలగించాలని, అనేక విధాలుగా భక్తులు తమ యొక్క విశ్వాసంతో ఈ తపస్ కాలంలో పాల్గొని గుడ్ ఫ్రైడేలో అత్యంత ప్రతి కరంగా ఏసుక్రీస్తు యొక్క గొప్పతనాన్ని చాటుతూ ఎర్రటి ఎండలో జాతీయ రహదారిపై బహిరంగ సిలువ యాత్ర సాగింది. ఈ సన్నివేశాలను చూసిన ప్రతి ఒక్కరు హృదయాలు తల్లడిల్లాయని, ఆయన చూపిన ప్రేమ అనురాగము ఎంతో గొప్పవని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ చర్చిలో సిలువ సన్నివేశాలతో పాటు సిలువ ఆరాధన మరియు పూజ బలి సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఏసుప్రభు యొక్క తిరుద్దేహమును భారీ సంఖ్యలో క్రైస్తవుల పాల్గొని వీధులలో యేసు యొక్క పాటలను గానం చేస్తూ జపాలతోనూ పాటలతో ఊరేగించారు. సుమారు 4000 మంది ఈ యొక్క సజీవ శిలువయాత్రలో పాల్గొని ఇంత చక్కని ఆదరణ ఇచ్చిన క్రైస్తవ భక్తులందరికీ పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు కల్లూరు జాతీయ రహదారిపై పోలీసులు ఒక ఆదరణ ప్రజాప్రతినిధుల యొక్క అభిమానము జాతీయ రహదారిపై ఉన్న వివిధ షాపుల వారు క్రైస్తవులకు చల్లని మజ్జిగ అందించడమే కాక వారి యొక్క భక్తి విశ్వాసాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు విచారణ గురువులు సురేష్ జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్లు ఆనంద్, విజయ్, కల్లూరు విచారణ సిస్టర్లు, కల్లూరు ప్యారిస్ కమిటీ, మరియాదళం, కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలు భక్తులు ఉపదేశకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా దేవాలయాల నూతనకమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

**- మారెమ్మగుడి చైర్మన్ గా వీరారెడ్డి, సంగమేశ్వరుని చైర్మన్ గా రావోజి**




**ఖమ్మంరూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వరుని, ఏదులాపురం సూర్య మేజర్ న్యూస్ మున్సిపాలిటీపరిధిలోని మారెమ్మగుడి ఆలయాలకు అభివృద్ధి నూతన పాలకమండలిలు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశాయి. సంగమేశ్వరుని ఆలయ పాలకమండలి చైర్మన్ గా భూక్య రావోజీ, సభ్యులుగా భూక్య సేవ్యా, బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోత్ వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బోన్రెడ్డి, మద్దెల ఉప్పలయ్య... మారెమ్మగుడి చైర్మన్ గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా బానోత్ భాస్కర్, దండి రామారావు, కీర్తిలక్ష్మినారాయణ, కుసుమ రాజ్కుమార్, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాసరావు, వీర్ల వెంకయ్య, అజ్మీరా వెంకన్న, కందుల అబ్బిరెడ్డిలతో దేవాలయ ఇఓలు ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరయ్యి జరిపించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరునియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ, సిపిఐ మండల నాయకులు పెండ్లి నర్సిరెడ్డి, ఆళ్ల నాగిరెడ్డి, వి. రామాచారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు బోడ వెంకన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

### -నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి
### -కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
### -రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే







**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలని లో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్హావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నావ ని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హేంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి...

### సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పిలుపు...

**ఖమ్మం ఖానాపురం సూర్య న్యూస్**



మే 1వ తారీఖున ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ ఆఫీసులో గాలి అంజయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందు ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు యర్రా శ్రీకాంత్ గారి చిత్రపటానికి వై విక్రమ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కనీస వేతన చట్టాలను అమలు చేయకుండా వారి హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడు చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని, ఈ లేబర్ కూడా చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులంతా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యమై మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో ఆనాడు కార్మికులు చిందించిన రక్తంలో నుంచి పుట్టిన ఈ కార్మిక జెండా కార్మిక వర్గానికి అండ అని ఆ అమరవీరుల స్ఫూర్తితో ఈ మేడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని కోరారు ఖమ్మం నగరంలో ఈ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి క్యాడర్ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతి రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి అసంఘటిత కార్మికులు కనీస వేతనాలు లేక, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, పని గంటలు పెరిగి వారిపై పని ఒత్తిడి పెరుగుతుందని, దాంతోపాటు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల వచ్చే వేతనాలు సరిపోక ఆర్థికంగా కార్మికులకు కృంగిపోతున్నారని అన్నారు. కార్మికులు ఈ సమస్యలపై పోరాటాలు చేస్తే తప్ప ప్రభుత్వాలు వాటంతట అవి పరిష్కరించే పరిస్థితుల్లో లేవని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు మేడే స్ఫూర్తితో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య , మండల కమిటీ సభ్యులు కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, తిప్పర్తి నరసింహారావు, జట్ల ఆనందరావు, తాళ్లపూడి మంగమ్మ, సత్తెనపల్లి శ్రీను, తోట నాగరాజు, వడ్డేపల్లి నరేంద్ర, గొర్రెముచ్చు నాగేశ్వరరావు, చారు ప్రసాద్, మాచర్ల గోపాల్, నల్లమల సత్యనారాయణ, వేదగిరి మురహరి, శాఖ కార్యదర్శి డి విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చిన ఎస్సై రవి,పోలీస్ సిబ్బంది

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



జూలూరుపాడు వినోభనగర్ గ్రామాల సరిహద్దు వద్ద ప్రధాన రహదారి వాహనాల రద్దీతో ధ్వంసమై గుంతల మయం అయింది. తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి నిత్యం వందల వాహనాల రాకపోకలతో రహదారి రాళ్లు తేలి గుంతల మయమైంది. దీని కారణంగా నిత్యం పలు వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని సమాచారం తెలిసిన జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి తన సిబ్బందితో కలిసి గుంతలు ఏర్పడిన చోట్ల పూడ్చి వేయించారు. ఎస్సై బాదావత్ రవి,పోలీస్ సిబ్బంది చర్యలను మండల ప్రజల అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

### -నిరసనగా ఇల్లందులో ముస్లింల మానవహారం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు ఇల్లందు పట్టణములోని అన్ని మసీదుల్లో ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు ముస్లిం కమిటీల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ మానవహర కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ముస్లిం మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ డౌన్ డౌన్ అంటూ రాస్తారోకో చేసిన ముస్లింలు

### - వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు నిరసనగా....

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శుక్రవారం నాడు స్థానిక వెంగళరావు నగర్ లోని మేరాజ్ మస్జిద్ ఆధ్వర్యంలో కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్ కి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు స్థానిక మేరాజ్ మస్జిద్ వెంగళరావు నగర్ ముస్లిమ్స్ సోదరులు రాష్ట్ర రహదారి పై నిరసన చేపట్టారు . ఈ రాస్తా రోకో లో మోడీ డౌన్ డౌన్ అంటూ తమ భావోద్వేగాన్ని తెలియజేస్తూ ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసే అంతవరకు ఈ పోరాటాన్ని విశ్రమించబోము అని నినదించారు.ఈ కార్యక్రమంలో వెంకటరావు నగర్ ముస్లిం సోదరులు మసీదు కమిటీ వారు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసిన రజాక్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక కిష్టారం ఓసి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలుసుకొని కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై పిఓ తో చర్చించారు. కిష్టారం ఓసి లో మాన్ పవర్ సర్దుబాటు చేయడంతో పాటుగా ముఖ్యంగా టెక్నీషియన్స్ , ఫిట్టర్లు , ఎలక్ట్రిషన్లను ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగుల పలు సమస్యలు మరియు ఓసి లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఏర్పాటుచేసిన క్యాంటీన్ , రెస్ట్ హాల్ లో సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. క్యాంటీన్ లో ఉద్యోగులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , నాయకులు హేమంత్ , దొంతిమళ్ల శ్రీనివాస్ , అఫ్రోజ్ , నజీర్ , కోటి , మురళి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పక్కా ఇళ్లు లేవు,పారిశుధ్యం కానరాదు

## -పల్లెల్లో అస్థవ్యస్థంగా గ్రామాలు





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 18) మండలం లోని విశ్వనాధపల్లి, ఎర్రబోడు, మాధారం గ్రామాల్లో ప్రభుత్వం పక్కా ఇండ్లు లేవని,పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్యం అధ్వనంగా ఉందని అయా గ్రామాల ప్రజలు వాపోయారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమస్యల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వనాధపల్లిలో డబల్ ఇండ్ల కాలనీ రహదారి ఆధ్వనంగా ఉందని వర్షం వస్తే దారిపై నడవ లేక జారీ పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి క్రాస్ రోడ్ నుండి విశ్వనాధపల్లి ప్రధాన రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారని ఆ దారి వెంట వీధి ల్కెట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పథకాలు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, చాలా మందికి అమలు కాలేదని, కూలీలకు ఇందిరమ్మ భరోసా ఇవ్వలేదని తెలిపారు. ఎర్రబోడులో గత 12 ఏండ్లుగా ఒక్క పక్కా ఇళ్లు మంజూరు కాలేదని గ్రామస్తులు తెలిపారు. పూరి గుడెసెలు, రేకుల షెడ్డుల్లో బిక్కుబిక్కు మంటూ జీవన సాగిస్తున్న సర్వే బృందానికి తెలిపారు. గ్రామపంచాయతీ భవనం మధ్యలోనే ఆగిపోయింది, అంతర్గత రోడ్లు, సైడు కాలువ సమస్య లపై సర్వే బృందానికి తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 22 మండలకార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య లు తెలిపారు. ఈ సర్వేలో వల్లభినేని మురళి, గుర్రం వెంకటేశ్వర్లు, తుమ్మోజు రాంమ్మూర్తి, కాటేపల్లి నవీన్, షేక్ సైదులు, సురబి కొండలు, మేస్త్రీ సైదులు, ఇమ్మడి నర్సయ్య, గుగ్గిళ్ల వెంకన్న, వడ్డే రవికుమార్, పూనెం బాబు, కాటేపల్లి సామ్రాట్, పొట్లకాయల రమేష్, భూతం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించిన ఇసుక అక్రమార్కులు

## -పంట పొలం, రోడ్డు ధ్వంసం, -ఆగని ఇసుక అక్రమ రవాణా

## -అలంకారప్రాయంగా మారిన సరిహద్దు చెక్ పోస్ట్

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):



ఇసుక అక్రమార్కులు మరోసారి బరితెగించారు. రైతులు కష్టపడి సాగు చేసిన పంట పొలాన్ని సైతం ధ్వంసం చేయటానికి వెనుకాడ లేదు. ఆరుగాలం ఎండనక వాననక శ్రమించి సాగుచేసిన పంట చేతికందే తరుణంలో ఇసుక అక్రమార్కుల వలన తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతు లబోదిబోమంటూ విలేకరులను ఆశ్రయించాడు. బోనకల్ కు చెందిన మరీదు రామారావు అనే రైతు చెరువు కట్ట సమీపంలో వరి సాగు చేశాడు. పొలం పక్కనే ఆంధ్ర ప్రాంతానికి లింకు రహదారి ఉండటం అతనికి శాపంగా మారింది. గురువారం అర్ధరాత్రి ఆంధ్ర ప్రాంతంలోని లింగాల ఏటి నుంచి బోనకల్ మీదుగా అక్రమార్కులు ఇసుకను తరలించే క్రమంలో రామారావు పొలం వద్ద ట్రాక్టర్ ఫల్టీ కొట్టింది. చెరువు దిగువ ప్రాంతం కావడంతో పాటు మాగాణీ అయినందున రోడ్డు వద్ద ట్రాక్టర్ తొందరగా బయటికి రావకపోవడంతో జెసిబిని తీసుకువచ్చి బయటికి తీశారు. ఈ క్రమంలో రైతు సాగుచేసిన వరి పంట ధ్వంసం అయింది. దీంతోపాటు రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతినడంతో పొలాలకు వెళ్లే రైతుల రాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమ మార్గంలో వందలాది ట్రాక్టర్లు బోనకల్ మీదుగా ఇసుకను తరలిస్తున్న పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బోనకల్ బ్రాంచ్ కెనాల్ వద్ద అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. కానీ అది అలంకారప్రాయంగా మారింది. అక్రమార్కులు ఆంధ్ర సరిహద్దు మార్గాలైన డొంక రోడ్లను ఇసుక తోలకాలకు



అనువుగా మార్చుకున్నారు. నిత్యం ఇసుక తోలకాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు చూసి చూడనట్లుగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే చర్చ కూడా జోరుగా వినిపిస్తుంది. పంట పొలం ధ్వంసం చేసిన ఇసుక అక్రమార్కులపై బాధిత రైతు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. నిత్యం గస్తి తిరిగే పోలీస్ బందోబస్తు ఉన్నప్పటికీ అర్ధరాత్రి వేళ ఇసుక ట్రాక్టర్లు ఎలా వెళ్తున్నాయని ప్రజలు సైతం ప్రశ్నిస్తున్నారు. రైతు పొలాన్ని ధ్వంసం చేయడమే కాకుండా సామాన్య పౌరుల మీదకు కూడా అక్రమ ఇసుక తోలకదారులు దాడులు చేయడానికి సైతం వెనకాడటం లేదనే విమర్శలు కూడా బాహాటంగానే వినిపిస్తున్నాయి. రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల ఇసుక అక్రమార్కులకు అక్రమ తోలకాలు కాసుల వర్షం కురిపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. తన పొలానికి జరిగిన నష్టానికి సంబంధించి పరిహారం ఇప్పించాలని సంబంధిత అధికారులు బాధిత రైతు కోరడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక తోలకాలకు కళ్లెం వేయాలని ముక్తకంఠంతో ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణిలో వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ మానవహారం ...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 18) మండలంలోని వక్ఫ్ చట్టానికి సవరణలను వ్యతిరేకిస్తూ సింగరేణిలో ముస్లింలు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.సింగరేణిలోని జామేమసీదులో శుక్రవారం ప్రార్ధనలు అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించిన ముస్లింలు మానహారంగా నిల్చోని వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నినదించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లిం ధార్మిక ఆస్తులను సంరక్షించే సంస్థ వక్ఫ్ బోర్డులో ముస్లింమేతర వ్యక్తుల పెత్తనంను అనుమతి సహేతుకం కాదన్నారు. వక్ఫ్ అస్తులను ప్రభుత్వ భూములుగా చూపే కుట్రలో భాగమే కేంద్రం అమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు అని విమర్శించారు. ముస్లిం,ఇతర మతాల మధ్య తీవ్ర ఆగాధం నెలకొల్పటానికి చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరు గమనించి సామరస్యంతో మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో జామేమసీదు అధ్యక్షులు షేక్ మున్నీరుద్దీన్,నాయకులు ఎండీ.యాకూబ్అలీ,ఎస్కె.బందేలి, షేక్ షంషుద్దీన్, షేక్ షఫీ,ఎండీ.హనీఫ్, అబ్దుల్మతీన్,మజీద్పాషా(షేర్), జావీద్, ఫారుక్, ముజామిల్, తాజుద్దీన్, సయ్యద్ చంద్పాషా,అంకుష్ పాల్గొన్నారు.

# జీసస్ యేసుక్రీస్తు బోధనలుశాంతి సందేశాలు

## -డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాధల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోడుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, పరిజన స్త్రీలు పురుషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-







మండలంలోని అన్ని చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు, అయ్యవారిగూడెం ఆర్.సి.యం చర్చ్ విచారణ గురువులు ఫాదర్ కొప్పుల.శౌరి,బట్టు.ఏసు ఆధ్వర్యంలో శిలువ యాత్రను గ్రామ వీధిలు గుండా ప్రత్యేక ప్రార్థన చేస్తూ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు మధ్య భక్తుల ుకు గురువుల ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం ఏసుప్రభు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ కొప్పుల .శౌరి మాట్లాడుతూ యేసు శిలువ వేయబడిన తర్వాత చివరి ఏడు మాటలు గురించి వివరించారు. క్రీస్తు శిలువ యాత్రతోనే మానవాళి కి పాప విముక్తి కలిగిస్తుందని, క్షమగుణం, బాధ్యత, ప్రేమ, పాప ఒప్పుకోలు, దయగుణాలు అలవర్చుకోవాలని అన్నారు. పాపుల కోసమే ఏసు క్రీస్తు ఈ లోకంలో జన్మించి శిలువలో రక్తం చిందించి ప్రాణా లను అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ ఫాతిమా, సిస్టర్.కుమారి, జి జి.సిస్టర్, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, పాలెపు



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 18 :** మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు సంగెపు శ్రీనివాసరావు శిరోమణి దంపతుల కుమారుడు చిరంజీవి కృష్ణ ప్రసాద్ చిరంజీవి తులసి ల వివాహ వేడుకల్లో శుక్రవారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని వధూవరులను వారు ఆశీర్వాదించారు అందులో భాగంగా అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు స%శీ%గెపు సత్యనారాయణ శాంతమ్మ ల దంపతుల కుమారుడు చిరంజీవి శివ చిరంజీవి లక్ష్మీ లావణ్య ల వివాహ వేడుకల్లో కూడా పాల్గొని ఆ ఇరువురు చిరంజీవులను వారు ఆశీర్వాదించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ ఎంపీటీసీ సభ్యులు జినుగు శ్రీనివాసరావు దేవరపల్లి భాస్కరరావు మాదల వెంకటేశ్వరరావు మాదల రవి మోర్తాల పిచ్చిరెడ్డి తాళ్లూరి వెంకటేశ్వరరావు గ్రామ సండ్ర పాలెపు అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమే కాదు ప్రజాస్వామ్యం కు పెను ప్రమాదం

### –హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** వక్ఫ్ సవరణ చట్టం కేవలం రాజ్యాంగం కు విరుద్ధమే కాకుండా మన ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం వంటిదని హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ విమర్శించారు. శుక్రవారం స్థానిక సిద్ధికియా మసీదులో జరిగిన నమాజు సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వస్తున్న సందర్భంగా దేశానికి మంచి రాజ్యాంగం అవసరం ఏర్పడినప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో అందరికీ మేలు కలగజేసే రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని తెలిపారు. ఆ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రతి మతానికి స్వేచ్ఛ ,స్వాతంత్రం ఏర్పడిందని నేటి ఈ నల్ల వక్ఫ్ సవరణ చట్టం ఆ రాజ్యాంగాన్ని వ్యతిరేకంగా , ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 2014 తర్వాత పాలన పగ్గాలు చేపట్టిన బిజెపి మెల్ల మెల్లగా మన రాజ్యాంగాన్ని సమూలంగా నిర్మూలించే కుట్రను గత 11 సంవత్సరాల నుండి అమలు పరుస్తూ వస్తుందని ఆరోపించారు. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోనే ముస్లిం వక్ఫ్ చట్టంగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ దీనిని స్వాతంత్రం అనంతరం 1954లో వక్ఫ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. వక్ఫ్ అంటే అల్లా ( దేవుడు) పేరుతో దానం చేయబడ్డది అని అర్థం... ఈ వక్ఫ్ ను అమ్మడం, కొనడం అలాగే కబ్జా క్రిమినల్ నేరమని , జైలు పాలు కాక తప్పదని వెల్లడించారు. ఇలాంటి నల్ల వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమే కాదు ఇది ముస్లింలపై దాడి వంటిదని అభివర్ణిస్తూ ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సుప్రీంకోర్టు దీనిపై రెండు అంశాలపై ప్రశ్నించిన తీరు దేశంలో ఇంకా న్యాయం ఉందని నిరూపించిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం( 19వ తేదీన) హైదరాబాదులో ఏఐఎంఐఎం కు చెందిన కార్యాలయం లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఆధ్వర్యంలో దారు సలాం లో రాత్రి 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరిగే సమావేశంలో అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొనాలని హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ పిలుపునిచ్చారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

### –కూసుమంచిలో ముస్లీం, మైనారిటీలు నిరసన ర్యాలీ...





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కూసుమంచి మండల ముస్లిం సమాజం శుక్రవారం మండల కేంద్రమైన కూసుమంచిలో భారీ ప్రదర్శన, మానవహారాన్ని నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వక్ఫ్ ముస్లింల హక్కు ఇతరులకు లేదు దీనిపై హక్కు అని వక్ఫ్ అల్లాహ్ ఆస్తి – దీని పరిరక్షకులు ముస్లింలేనని నినదీస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నందు మానవహారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముస్లిం మైనారిటీ నాయకులు మౌలానా తల్హారాషిద్, మహమ్మద్ ఆసీఫ్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగపరంగా ముస్లింలకున్న మత స్వేచ్ఛను హరిస్తూ వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయాలనే ఉద్దేశంతో మరియు వక్ఫ్ ఆస్తులపై ముస్లిమేతరుల ఆధిపత్యానికి తెరలేపి ముస్లిం సమాజాన్ని కించపరిచే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని, అలాగే తన అనుయాయుల ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులకు చట్టబద్ధత కల్పించాలనే ఒక దురుద్దేశంతో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు. ముస్లింల మత ఆస్తులైన వక్ఫ్ బోర్డు నందు ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని సుప్రీం కోర్ట్ ప్రశ్నించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం లో మార్పు రాలేదని, అప్రజాస్వామిక రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు ఈ చట్టాన్ని వెనక్కు తీసుకునే వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నందు మండల ముస్లిం సోదరులు,ముస్లిం పర్సనల్ లా బోర్డు బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అక్రమ్, మత పెద్దలు అబ్దుల్ రహీం, హాజీ బొజ్జనియా, మీరా సాహెబ్, జహంగీర్ షరీఫ్, డాక్టర్ అబ్దుల్ జబ్బార్, షేక్ అలీ, షేక్ బాబు, షేక్ హుస్సేన్, షేక్ రఫీ, పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

### –రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల

### –ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### – 16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్ధనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, లోటస్హిల్స్ అధ్యక్షులు తన్నీరు రామకృష్ణ, అయినాల శ్రీనివాసరావు (సెక్రెటరీ)తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లుకి వ్యతిరేకంగా ముస్లింల నిరసన ర్యాలీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు కు వ్యతిరేకంగా చేసిన బిల్లును బిల్లుకు నిరసనగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. టేకులపల్లి మండల ముస్లింల ఆధ్వర్యంలో టేకులపల్లి మసీదులో నమాజ్ అనంతరం ముస్లింలు అందరూ మసీదు నుంచి టేకులపల్లి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డుని , వక్ఫ్ బోర్డు ఆస్తులలు రక్షించాలని , రాజ్యాంగాన్ని కాపాడాలని వక్ఫ్ బోర్డులో సవరణలు సరైనది కాదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సదర్ హనీఫ్ , సుభాన్ ఆలీ , అహ్మద్ మౌలానా , హఫీజ్ అబ్దుల్ అజీమ్, మౌలానా ఖాజా, నయీమ్, రఫీ , హాజీ , ఆరిఫ్ , రహమతుల్లా , షకీల్ , పాషా , రియాజ్ టేకులపల్లి బేతంపూడి పెట్రాంచలకా స్టేజి రామచంద్రంపేట కోయగూడెం ముత్యాలంపాడు తడికలపూడి గ్రామాలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.

# నైని బొగ్గు గని సింగరేణి చరిత్రలో ఒక కీలక ఘట్టం

**ప్రారంభించిన సింగరేణి చైర్మన్‌కి అభినందనలు**

**బిఎంఎస్ నేతలు**

**కార్మికులకు ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలి**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ని బీఎంఎస్ నాయకులు,ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు, కార్యదర్శి జీవీ కృష్ణారెడ్డి, ఉట్ల గణేష్, శ్యామ్ లాల్ తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ ఒడిశాలో నైని బొగ్గు గని ప్రారంభం కావడం వల్ల సింగరేణికి వచ్చే లి34 సంవత్సరాల బలమైన భవిష్యత్తు ఏర్పడిందన్నారు. ఈ గనిలో 340 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. ఈ గని కేంద్ర ప్రభుత్వం 2015లో కేటాయించినప్పటికీ, గత ఒడిశా ప్రభుత్వ భూమి సేకరణ, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం చేయడం వల్ల ప్రారంభం కావడంలో అడ్డంకులు ఎదురయ్యాయి. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న బీజేపీ ప్రభుత్వం, కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి చొరవతో ఈ గని ప్రారంభమయ్యిందన్నారు. ముఖ్యంగా సింగరేణి సి అండ్ ఎండీ తన పరిపాలనా నైపుణ్యం, సమన్వయంతో కేంద్రం, రాష్ట్రాల నుండి అవసరమైన అనుమతులు సాధించి, అత్యంత వేగంగా బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం చారిత్రాత్మక విషయమని పేర్కొన్నారు. ఇది సింగరేణి చరిత్రలో ఒక కీలక ఘట్టమని కొనియాడారు. అదే విధంగా సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు అందరికీ ఐడెంటిటీ కార్డులు ఇవ్వాలని, 1992లో జెబిసిసిఐ తో యాజమాన్యం చేసుకున్న ఎంఓయూ ప్రకారం ప్రస్తుతం కొత్తగా చేరిన వారందరికీ కూడా ఐడి కార్డులు జారీ చేయాలని ఒక మెమోరాండం ద్వారా సీఎండీ కి వినతి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము




**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని సులానగర్ ఆర్ సి ఎం చర్చిలో గుడ్ ఫ్రైడే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిశుద్ధ సిలువ మార్గం 14 స్థలాలలో, యేసు క్రీస్తు వేషధారణలతో కీర్తనలు ఆలపిస్తూ, ఊరేగింపుగా ప్రదర్శనలు చేపట్టారు. ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ మార్నేని అర్లయ్య దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ మార్నేని అర్లయ్య వాక్యాన్ని బోధిస్తూ , ప్రభువు చెప్పినట్టుగా మనకు మనం తగ్గించుకుంటామో , వారి జీవితాలు బాగుపడతాయి,మానవాళి పాప పరిహారార్థమై ,ఏసుప్రభు సిలువ మీద మరణించారని, ఏసుక్రీస్తు త్యాగాన్ని గుర్తు చేశారు. వాక్య సందేశాలను దేవాలయంలో పాల్గొన్న క్రైస్తవ భక్తులకు ఫాదర్ బోధించారు. అనంతరం 4 రోజులు ఉపవాసం ఉన్న సోదరులు, సోదరీమణులు శుక్రవారం దీక్షను విరవింప చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయగూడెం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు, జిన్నెలగూడెం, ఆళ్లపల్లి, గ్రామాల్లోని ఆర్సీఎం, సీఎస్ఐ, పెంతుకోస్తు దేవాలయాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆర్సీఎం విచారణ గురువు ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం, ఫెలోషిప్ అధ్యక్షులు పరమ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభు సిలువ వేయబడిన రోజున శుభశుక్రవారం వేడుకలను క్రైస్తవులు పురవీధుల గుండా బహిరంగ సిలువమార్గం, సుల్వారాధన, సిలువపై పలికిన 7 మాటలు క్రైస్తవ భక్తులకు విశ్వాసులకు పలు చర్చిల్లోని బోధించారు. ఏసుప్రభు శుక్రవారం సిలువ వేయబడి శనివారం తెల్లవారుజామున మృత్యుంజయుడై పునరుద్దాన ఏసుప్రభువు వేడుకలను క్రైస్తవ భక్తులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, సంఘ పెద్దలు కన్నయ్య, చిరంజీవి, చంటి, మమత, సునీత, సంతోషం, కర్కపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, నిట్ట ప్రవీణ్, సుధాకర్, దాసు, అబ్బాస్, గాడుదుల ప్రసాద్, బాబు, స్వామిదాస్, శేఖర్, కౌసల్య, బాయమ్మ, మనెమ్మ, చిట్టెమ్మ, సుజాత, విజ్జమ్మ, మౌనిక, సంగీత, పరమ సులోచన, రాజీ, మంగ, అన్నపూర్ణ, లలిత, రుక్మిణి, కుమారి, సునీత, కనకలక్ష్మీ, నరసింహారావు, బొమ్మెర నాగేశ్వరరావు, కిరణ్, జీవన్, అంతోని, నవీన్, బన్నీ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం





**రైతులకు భూభారతి న్యాయం జరుగుతుంది**

**ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం**

**రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,**

**కరకగూడెం, సూర్య( మేజర్ న్యూస్)–** ప్రజల కోసం, ప్రత్యేకంగా రైతుల భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కరకగూడెం మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలోభూ భారతి చట్టం అవగాహన సదస్సును మండల్ తహసిల్దార్ ఎంపీడీవో తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తాసిల్దారులు పరిష్కరిస్తారన్నారు. ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజా ప్రతినిధులు అధికారులు పంచాయతీ సిబ్బంది వైద్య సిబ్బంది ఆదివాసి సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులకు భూభారతి అవగాహన సదస్సు




**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం గురించి ఈనెల 20న మధ్యాహ్నం రెండు గంటలకు అవగాహన సదస్సు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలోనిర్వహించబడునని తాసిల్దార్ నాగ భవాని శుక్రవారం తెలిపారు. అనంతరం ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, చేపట్టినభూ భారతి చట్టం ద్వారా, భూమి పట్టాకాని, రైతుల కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులుకోరం .కనకయ్య , భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, ఆర్‌డిఓ , సంబంధిత అధికారులు హాజరై వారి సమక్షంలో రైతులకు భూసమస్యలను పరిష్కరించేందుకు చేసిన చట్టం గురించి వివరిస్తారని తెలిపారు. కావునటేకులపల్లి మండలంలో గల అన్ని గ్రామాల రైతులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సూర్య
www.suryaa.com
శనివారం 19, ఏప్రిల్ 2025

# జేకే సింగరేణి క్వార్టర్స్ కూల్చివేతను నిలిపివేయాలి

## సిపిఎం డిమాండ్

### నివాసం ఉంటున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** జెకె ఓసి నిర్వాసితులకు ఇచ్చిన సింగరేణి కోటర్స్ కూల్చివేతను నిలిపివేయాలని నివాసం ఉంటున్న వారికి ప్రత్యాయం కల్పించి అప్పుడే ఖాళీ చేయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పోలీసులను అడ్డగించారు. శుక్రవారం జెకె క్వార్టర్స్ ఆవరణలో పోలీసులు దగ్గరుండి కోటర్స్ను ఖాళీ చేయాలని ఆదేశిస్తున్న సందర్భంలో ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ శ్రేణులు పోలీసులను అడ్డగిస్తూ మాట్లాడారు.ఇల్లందు పట్టణంలో జేకే ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఆనాడు ప్యాకేజీ పూర్తి స్థాయిలో పొందని వారికి, స్థలం, ఇంటి స్థలం, ఇళ్ళు ఇవ్వని వారికి, కొంత మందికి ఆర్%ఉ%ఆర్ ప్యాకేజీ క్రింద ఇంటి స్థలం పట్టాలను అప్పటి ఆర్డీఓ ఇచ్చారని, స్థలం చూపించని వారికీ ఆనాడు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంత మందికి జేకే క్వార్టర్స్ ఉన్న ఏరియాలో క్వార్టర్స్ ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.వారిని ఇప్పుడు అధికారులు ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా క్వార్టర్స్ ను ఖాళీ చేయించాలని సెలవు రోజున పోలీస్ లను పంపించి బలవంతంగా ఖాళీ చేయించి కూల్చాలని చూస్తున్నారని ఇది సరికాదని భూ నిర్వసితుల సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్‌నబి అన్నారు.ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేసి చేతులు దులుపోకోవాలని సింగరేణి అధికారులు చూస్తున్నారన్నారు. ఆనాటి ఆర్డీఓనే స్వయంగా స్థలాలకు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదం ఉందన్నారు.పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. నిర్వసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యన్మయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షంలో ఉద్యమలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సింగరేణి జి.యం కార్యాలయ ముట్టడికి తరలిరండని పిలుపునిచ్చారు.జేకే ఓసి నిర్వాసితులకు ఇచ్చిన క్వార్టర్స్ కూల్చి వేతను నిరసిస్తూ శనివారం ఇల్లందు సింగరేణి జి.యం ఆఫీస్ ముట్టడికి నిర్వసితులు అందరు తరలి రావాలని సిపిఎం ఇల్లందు మండల కమిటీ కార్యదర్శి ఆలేటి కిరణ్ పిలుపునిచ్చారు. అధికారులు ఇచ్చిన పట్టాలు నకిలీవా, ఒరిజినలా అధికారులే తెల్చాలని ప్రత్యామ్నాయం చూపిన తరువాతే ఎటువంటి చర్యలు అయినా చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, జేకే ఓసి నిర్వసితులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ పేతురు దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు





వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సీఎస్ఐ పేతురు దేవాలయంలో ప్యాస్ట్ రేట్ చైర్మన్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవాళిని పాపాల నుండి విముక్తి చేయడానికి సిలువ మార్గాన్ని ఎంచుకొని తన రక్తాన్ని చిందించి పాపా దోషాలను ప్రక్షాళన చేశారు సర్వలోకానికి సర్వకాలికమైన శాంతి సందేశాన్ని తన త్యాగంతో యేసు చాటి చెప్పారు 40 రోజుల ఉపవాసం ఉండి ప్రార్థనల లో గడపడం జరిగింది.. ఈ సందర్భంగా ఏడు మాటలు ధ్యానిస్తూ మధ్యాహ్నం మూడు గంటల సమయం వరకు యేసు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రార్థనలో గడపడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ అనిల్ బాబు మాట్లాడుతూ యేసు తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి. ప్రజలు నిలువబడి చూచు చుండిరిబీ అధికారులునువీడు ఇతరులను రక్షించెనుబీ వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్నుతానురక్షించుకొనునని అపహసించిరి. అంతట సైనికులు ఆయనయొద్దకు వచ్చి ఆయనకు చిరకనిచ్చి నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుమని ఆయనను అపహసించిరి. ఇతడు యూదుల రాజని పైవిలాసముకూడ ఆయనకు పైగా వ్రాయబడెను. వ్రేలాడవేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచునీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించు కొనుము, మమ్మునుకూడ రక్షించుమని చెప్పెను. అయితే రెండవవాడు వానిని గద్దించినీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమేబీ మనము చేసినవాటికి తగిన ఫలము పొందు చున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందు కాయన వానితోనేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను. అప్పుడు రమారమి మధ్యాహ్నమాయెను. అది మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటిమీద చీకటి కమ్మెనుబీ సూర్యుడు అదృశ్యుడాయెనుబీ గర్భా లయపు తెర నడిమికి చినిగెను. అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసితండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను. శతాధిపతి జరిగినది చూచిఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి దేవుని మహిమపరచెను. చూచుటకై కూడివచ్చిన ప్రజలందరు జరిగిన కార్యములు చూచి, రొమ్ము కొట్టు కొనుచు తిరిగి వెళ్లిరి. అతడు సజ్జనుడును నీతిమంతుడునై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యముకొరకు కనిపెట్టు చుండినవాడు. అతడు పిలాతునొద్దకు వెళ్లి, యేసు దేహము (తనకిమ్మని) అడుగుకొని దానిని క్రిందికి దించి, సన్నపు నారబట్టతో చుట్టి, తొలిచిన రాతి సమాధిలో ఉంచెను. అందులో ఎవడును అంతకు మునుపెప్పుడును ఉంచబడలేదు. ఈ కార్యక్రమం లో కమిటీ సెంబర్లు శ్రీలమైత్రి వారు సంగతులు పాల్గొన్నారు.

# మాజీ రెవిన్యూ ఉద్యోగి పొన్నెకంటి సత్యం 25 వ వర్ధంతి

**కొత్తగూడెంటౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెంలోని బస్ స్టాండ్ ప్రాంగణంలో సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పొన్నెకంటి సత్యం 25 వ వర్ధంతి సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజుఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఆహార పొట్లాలను పంపిణీ చేసారు. అనంతరం సత్యంచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పొన్నెకంటి వర్షిత, ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సమత,కోశాధికారి పొన్నెకంటి జయకుమారి, జిమ్ రాము,హెమకేష్ పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టంను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దు

## ఏఎస్ జే చైర్మన్ ఎంఏ రజాక్

### అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు పోస్టు కార్డు ద్వారా విన్నపము



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కొత్తగూడెం జామియ మసీద్ లో జరిగిన పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఛైర్మన్ యం.ఏ.రజాక్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, ఈ రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టం ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు పోస్టు కార్డులు రాసి తమా అవేదనను వ్యక్తం చేశారు.జమ్మూ నమాజ్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు, షేక్ అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జామియ మసీద్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా,మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ ఇస్మాయిల్ రైల్వే, మహమ్మద్ నీసార్, మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్,మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ అక్తర్ పాషా, మోయిన్, యం.ఏ. రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరి మృతికి సంతాపం తెలిపిన టీబీజీకేఎస్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి సూర్య,( మేజర్ న్యూస్)–** సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లోవాల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బంగారి ఏడు కొండలుసతీమణి బంగారి మల్లేశ్వరి మృతి కి టీబీజీకేఎస్ నాయకులు శుక్రవారం ఆమె మృతదేయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో వాల్ ఆపరేటర్ గా పని చేస్తున్న బంగారు ఏడుకొండలు సతీమణి మల్లేశ్వరి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మల్లేశ్వరి మృతి చెందిన విషయం తెలుసుకున్న టి.బి.జి.కే.ఎస్ యూనియన్ కార్పొరేట్ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీనివాసరావు ,కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్ ,సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి మోయ సూర్యనారాయణ ,ఈ.వి రావు ,నాయకులు జలాలుద్దీన్ , మల్లేష్, హీరా లాల్ ,శ్రీనివాస్,శంకర్ , కాంట్రాక్ట్ కార్మికులు రమేష్, బాలకృష్ణ, విజయ్,సునీల్, తులసి రామ్,గణేష్,శేఖర్, తదితర నాయకులు,కార్మికులు పాల్గొని కుటుంబ సభ్యులకు సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఊరు వాడా... ఓరుగల్లు బాట పట్టాలి – బండారి




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 27లో వరంగల్ లో జరిగే బీ.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని 35 వార్డులో వాల్ రైటింగ్ ద్వారా ప్రచారం చేస్తూన్నా తాజా మాజీ 35 వార్డ్ కౌన్సిలర్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రుక్మాంగదర్ బండారి కోరారు. 2000 సంవత్సరంలో పిడికెడు మందితో స్థాపించిన పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకొని వేడుకలు జరుపుకుంటున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఎంతమంది కుట్రలు, కుతంత్రాలు చేసిన చావు నోట్లో తలపెట్టి 2014 రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడిన మహా నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ భవిష్యత్తు టిఆర్ఎస్ పార్టీ యేనని ప్రజలు గుర్తించారని బండారి తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 19, ఏప్రిల్ 2025

# పెన్షన్‌ను వెంటనే పెంచాలి

## ఢిల్లీలో జరిగిన సీఎం పిఎఫ్ బోర్డు సమావేశం

## బి ఎం ఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** బొగ్గు గనికార్మికుల పెన్షన్లు ను దక్షిణ పెంచి అమలు చేయాలని జాతీయ నాయకుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన పిఎఫ్ బోర్డు సమావేశంలో ప్రస్తుతం ఉన్న పెన్షన్ రూ 5000, అలాగే యఫ్‌పిస్ 1971 ప్రకారం పెన్షన్ దారులకు ప్రస్తుతం అందుతుందన్నారు.కనీస పెన్షన్ రూ 1000 లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసినాట్లు ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ ఢిల్లీలో జరిగిన సమావేశ వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్‌లో పెట్టుబడులు శాతాన్ని ఏడు నుంచి పది శాతానికి పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీఎం పీఎం ప్రధాన కార్యాలయంలో పెట్టుబడులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్మారెడ్డి సూచించినట్లు తెలిపారు. ఎల్.టి.ఎఫ్(ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) లో పెట్టుబడుల శాతాన్ని 7 నుంచి 10 శాతానికి పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సిఎంపిఎఫ్ ప్రధాన కార్యాలయంలో పెట్టుబడులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని ఆయన సూచించనట్లు పేర్కొన్నారు.నూటికి నూరు శాతం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలని కోరగా, వచ్చే మే నెలాఖరుకల్లా పూర్తి చేయగలమని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి హామీ ఇచ్చారు.కోలిండియా నిర్ణయం మేరకు ప్రతి బొగ్గు టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌కు జమ చేయాలని బోర్డు సభ్యులందరూ సిఫార్సు చేయగా, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ అంగీకరించారని తెలిపారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రై డే

## సిలువ పై ఏసు క్రీస్తు ప్రాణ త్యాగాన్ని కీర్తించిన క్రీస్తు భక్తులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలో ఏసు క్రీస్తు భక్తులు గుడ్ ఫ్రైడే ను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి క్రీస్తు ప్రార్ధనా మందిరాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మండల కేంద్రంలోని రోమన్ కేథలిక్ మిషన్ చర్చ్( ఆర్‌సిఎం)పునీత నిర్మల దేవాలయ భక్తులు ప్రధాన వీధుల్లో ప్రత్యేకంగా ఏసుక్రీస్తు ఆనాడు సిలువ మోసిన విధంగా ప్రదర్శన నిర్వహించారు.చర్చ్ లో స్థానిక విచారణ కర్తలు ఫాదర్ బంధనాదం శౌరి బైబిల్ వాక్యాలను వినిపించారు. క్రీస్తు ప్రభువు మానవాళి పాప పరిహారార్థం రెండు వేల సంవత్సరాల క్రితం సిలువపై ప్రాణత్యాగం చేసారని,ఆ సందర్భాన్ని ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు శుభ శుక్రవారం (గుడ్ ఫ్రై డే) గా పాటిస్తారని క్రైస్తవ మత గురువులు పేర్కొన్నారు.సిలువ శ్రమల గీతాలు ఆలపించారు. ఫాదర్ బందనాదం శౌరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో కాకర్ల,వినోబా నగర్ గ్రామాల నుంచి ఏసుక్రీస్తు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రదర్ సతీష్, పాల్ సన్, సిస్టర్ అల్ఫోన్సా, మరియో, ఆర్తి, ఆశ, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.



# యేసుప్రభువు చూపిన మార్గంలోనే జీవించాలి

## కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్ ఆండ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అభిజిత్..

## క్షమాగుణంతో జీవించాలి..రేపు యేసు పునరుద్ధరణ రోజు" ఈస్టర్"గా పండుగ వేడుకలు..







**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –**లోకరక్షకుడైన యేసు ప్రభువు చూపిన మార్గంలోనే జీవించాలని..ఆయన చూపిన మాదిరిగానే పొరుగువారిపై ప్రేమానురాగాలను ప్రదర్శించాలని కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్ ఆండ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అభిజిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సి.ఎస్.ఐ చర్చ్ లో గుడ్ ఫ్రైడే ( శుభ శుక్రవారం) ప్రత్యేక ఆరాధనలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపవాస దీక్షలను ముగిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏసుప్రభువు మానవాళి పాప పరిహారార్థం ఎన్నో త్యాగాలు, అవమానాలను భరించారని గుర్తు చేశారు. ప్రజలందరినీ రక్షించడంకోసం ఏసుప్రభు శిలువపై తన ప్రాణాలను విడిచారని తెలిపారు.ఆ సిలువ వేస్తున్న క్రమంలో యేసు ప్రభువు పలికిన ఏడు మాటలను స్మరించుకొని వాటి విశేషాలను భక్తులకు వినిపించారు. ఈ ఎడవేడిమికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా త్రాగునీరును, మజ్జిగను ఉచితంగా అందజేశారు. అదేవిధంగా క్రీస్తు సిలువ వేయబడి పునరుద్దాన జరిగిన సంఘటన ఆధారంగా ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం తెల్లవారుజామున ప్రార్ధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సి.ఎస్.ఐ సహాయగురువులు రెవ అర్పితా అభిజిత్,రెవ జె.సుందర్ రావు,రెవ యేసేపు,ఫాస్టేట్ కమిటీ సెక్రటరీ జి.వినయ్, ట్రెజరర్ శేఖర్ అనిల్, కమిటీ సభ్యులు, స్త్రీల మైత్రి, సండే స్కూల్, యూత్ సభ్యులు, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏసుప్రభువు సిలువ వేయబడే ముందు యేరుషలేం వీధుల్లో సంచరించిన మాదిరిగానే కొత్తగూడెం ఆర్.సి.ఎమ్ చర్చ్ ఫాదర్ జయ ఆనంద్ ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుంచి ఆర్సీఎం చర్చి వరకు సిలువ యాత్రను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు ప్రభువు సిలువపై మరణించిన ఇతివృత్తాంతములు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం చర్చి ఫాదర్ జయరాజు, కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు :** గుడ్ ఫ్రైడే సందర్భంగా కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లో ఉన్న వివిధ చర్చుల్లో పలు చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు క్రైస్తవ నిర్వహించారు. ముఖ్యంగా న్యూ లైఫ్ చర్చిలో బ్రదర్ సందీప్, బెతస్త ప్రార్ధన మందిరంలో పాస్టర్ విజయ శరత్, సీయోను ప్రార్ధన మందిరంలో పాస్టర్ విజయ్ కుమార్, రామవరం సి.ఎస్.ఐ సెయింట్ ఆన్స్ చర్చ్, రుద్రంపూర్ సి.ఎస్.ఐ సెయింట్ థామస్ చర్చ్, తదితరుల చర్చ్ లలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్,ప్రియాంక,విజయ్ కుమార్,అజయ్,మనోహర్,రిచి, లైసి, జున్ను, తదితరులు తొలిసారి కొత్తగూడెం ఐక్య క్రైస్తవ కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం మైదానంలో "ఈస్టర్ కంటాట నాటికకు"భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

# కారుణ్య నియామక పత్రం అందజేసిన జిఎం కవితా నాయుడు




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ ఛాంబర్ లో కార్పొరేట్ ఏరియా లోని ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్‌లో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుని కుమారుని కి కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం, వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి,ఎండి ఎన్.బలరామ్‌ఆ దేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా సిహెచ్.పృథ్వీ రాజ్ కు నియామక పత్రం అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విద్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి,ఎండి, డైరక్టర్ (పా),ఉత్తర్వులు అందచేసిన జిఎం లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటిసయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ శ్యామ్ కిరణ్ పాల్గొన్నారు.

# జాన్ బి మృతికి సంతాపం తెలిపిన జిల్లా కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు గ్రామానికి చెందిన షేక్ జాన్ బి అనారోగ్యంతో ఖమ్మం లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. ఆమె మృతి చెందిన సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకట రెడ్డి మరణించిన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. జాన్ బి భర్త జానీ, కుమారుడు యాకుబ్ (బబ్లు వీడియో) కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి వాసు, నున్న రంగారావు, వేల్పుల నరసింహారావు, షేక్ సిద్దిఖ్, మాచినేని సత్యనారాయణ, ముత్తినేని గోపి, సతీష్, మహబూబ్, సుభాని పాల్గొన్నారు.

# ఘనంగా మర్యాద దినోత్సవం






**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రయాణికులతో కలిసి శుక్రవారం మర్యాద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు పూలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ బుకింగ్ గమ్యం యాప్ ద్వారా బస్సు వివరాలు తెలిపే లింక్ క్యూఆర్ కోడ్ ఉన్న కీ చైన్లను ప్రయాణికులకు అందజేశారు. ఒక్కో క్లిక్ తో పది ప్రయోజ నాలు పొందవచ్చు అని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తెలియజేశారు.ఈ సందర్భంగా అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్ శివప్రసాద్ ను సన్మానించి కి చైన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్లు, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.